**కమీషనర్ మరియు సంచాలకులు పాఠశాల విద్యాశాఖ వారిచే తేది: 19-7-2013 న సమయం: ఉ9.30 నుండి 11.00 వరకు నిర్వహించబడిన వీడియో కాన్ఫరెన్స్ నందు ఇవ్వబడిన ఆదేశములను పురస్కరించుకొని జారీ చేయబడిన సూచనలు:**

1. మధ్యాహ్నభోజనం వండుటలో మరియు వడ్డించుటలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించవలెను. భోజనం వండే ప్రదేశం మరియు వడ్డించే ప్రదేశం కూడా పరిశుభ్రముగా ఉండాలి.
2. వంట వండే దానికి ముందు మరియు వంట వండిన తరువాతా కూడా వంటపాత్రలు మలినాలు లేకుండా బాగా శుభ్రపరుచు కోవాలి.
3. వండుటకు ముందు బియ్యము, కూరగాయలు, పప్పుదినుసులు పరిశుభ్రముగా ఉప్పునీటితో కడుగవలెను. తద్వారా వాటిపై ఏర్పడి ఉండే క్రిమిసంహారకమందులు తొలగిపోతాయి.
4. తాజా కూరగాయలు వాడాలి. వాడిపోయిన, కుళ్లిన కూరగాయలు వినియోగించరాదు.
5. వంటకు ఐ.యస్.ఐ కంపెనీ ఆమోదము కలిగిన, సీల్డ్ ప్యాకెట్ నూనెలను మాత్రమే వినియోగించాలి. కల్తీ నూనెలు, ఇదివరకే వినియోగించబడిన నూనెలను వాడకూడదు. వంటకాలకు ఉపయోగించే ఉప్పు పోర్టిఫైడ్ అయోడైడ్ సాల్ట్ మాత్రమే వాడాలి. కల్లు ఉప్పు వాడరాదు.
6. భోజనం విద్యార్థుల కు వడ్డించుటకు ముందుగా ప్రధానోపాధ్యాయులు తిని చూచి, సవ్యముగా ఉన్నట్లయితేనే విద్యార్థులకు వడ్డించుటకు అనుమతించాలి.
7. భోజనానికి ముందు విద్యార్థులు తప్పనిసరిగా చేతులు, కాళ్లు శుభ్రపరుచుకోవాలి. అందుకు అవసరమైన నీటి సదుపాయం ఏర్పరచాలి. విద్యార్థులు తప్పనిసరిగా గోళ్లు కత్తిరించుకోవాలి.
8. పరిశుభ్రమైన త్రాగు నీరు మాత్రమే విద్యార్థులకు అందించాలి. వంట వండుటకు కూడా పరిశుభ్రమైన త్రాగు నీరు మాత్రమే వినియోగించాలి.
9. వంటవండే సమయంలోను, మరియు వడ్డించే సమయంలోను విద్యార్థుల తల్లులను కనీసం ఇద్దరినైనా పర్యవేక్షించేటందుకు నియోగించాలి.
10. మండల విద్యాశాఖాధికారి/ఉపవిద్యాశాఖాధికారి/జిల్లా విద్యాశాఖాధికారి ప్రతిదినం కనీసం 5 పాఠశాలలను సందర్శించాలి. మధ్యాహ్నభోజన పథకమునకు సంబంధించిన సమస్య ఏదైనా వారు గుర్తించినట్లయితే దానిని పాఠశాల స్థాయి/మండల స్థాయిలలో అక్కడి కక్కడే అప్పుడే పరిష్కరించి, నివేదిక జిల్లా విద్యాశాఖాధికారి వారికి పంపవలెను. వారి అధికార పరిధిలో లేని సమస్యలు మాత్రమే పరిష్కారం కొరకు పై అధికారులకు నివేదించాలి. సమస్య పరిష్కరించుటలో కొనసాగింపుధోరణి మరియు జాప్యము కనపరచకూడదు.
11. పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకం యొక్క పర్యవేక్షణ బాధ్యతల ను ప్రధానోపాధ్యాయులు ఏ మాత్రం అలక్ష్యం చేయకూడదు.
12. పాఠశాలలో వంటగదుల నిర్మాణం లక్ష్యం తేది: 31-8-2013 నాటికి పూర్తిచేయాలి.
13. నిర్మాణంలో ఉన్న మరియు నిర్మించబడిన వంటగదులను తప్పని సరిగా మండల విద్యాశాఖాధికారి/ఉపవిద్యాశాఖాధికారి/జిల్లా విద్యాశాఖాధికారి సందర్శించాలి.

14. ఇంప్లిమెంటింగ్ ఏజన్సీలకు బిల్లులు ప్రతినెల 5వ తారీఖు లోగా చెల్లించాలి. ప్రతినెల 1 వ తారీఖు నాటికి బిల్లులు సంబంధిత ప్రధానోపాధ్యాయుల వారు, మండలవిద్యాశాఖాధికారి వారికి చేర్పించాలి. 5వ తారీఖులోగా బిల్లులు చెల్లించడంలో ఆలస్యం జరిగినట్లయితే అందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖాధికారి భాద్యత వహించ వలసియుంటుంది.

15. మధ్యాహ్నభోజన పథకం నిర్వహణ లో అంతరాయం లేకుండా ఒక నెలకు అవసరమైన బియ్యం మాత్రమే పాఠశాలలో ఎప్పుడూ నిల్వ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. అంతకు మించిన బియ్యం పాఠశాలలో నిల్వ ఉండకుండా అన్ని పాఠశాలలో బియ్యం నిల్వలు అవసరమైన వరకు ఉంచుకోవాలి. ఇందుకు సంబంధించిన అకౌంట్లు పాఠశాలలోను మరియు మండల విద్యాశాఖ కార్యాలంలోను ఖచ్చితముగా నిర్వహించాలి.

16. బడ్జట్ వినియోగంలో యస్.సి., యస్.టి., జనరల్., అన్ని హెడ్ లలో విడుదల చేయబడిన బడ్జట్టు ను కూడా సక్రమంగా వినియోగించాలి. యస్.సి., యస్.టి., హెడ్లక్రింద విడుదల చేయబడిన బడ్జట్ వినియోగించబడని యడల అందుకు సంబంధిత యం.ఇ.ఒ బాధ్యత వహించవలసి యుంటుంది.

17. విద్యార్థులకు వారంలో రెండు సార్లు గ్రుడ్డు తప్పనిసరిగా వడ్డించాలి. గ్రుడ్డు కు బదులు గా ఇతర ప్రత్యాన్మాయము ఆహార పదార్థములు అనుమతించరాదు.

18. ప్రతి నెల మండల విద్యాశాఖాధికారి/ఉపవిద్యాశాఖాధికారులు మధ్యాహ్నభోజనపథకం నకు సంబంధించిన సందర్శన నివేదికలు జిల్లా విద్యాశాఖాధికారి వారికి 10 వ తేది లోగా పంపాలి.

జిల్లా విద్యాశాఖాధికారి
నెల్లూరు

టు,

1. అందరు మండల విద్యాశాఖాధికారులు/ఉపవిద్యాశాఖాధికారులు/ప్రధానోపాధ్యాయులకు
2. తేది: 19-7-2013 కస్తూరిభా కళా క్షేత్రం లో నిర్వహించబడిన యావన్మంది ప్రధానోపాధ్యాయులు/యం.ఇ.ఒలు/ఉ.వి.శాఖాధికారుల సమావేశంలో ప్రకటించడమైనది.
3. నకలు గౌరవనీయులైన కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, నెల్లూరు వారికి సమర్పితము
4. నకలు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్యాశాఖ, గుంటూరు వారికి సమర్పితము.
5. నకలు కమీషనర్ మరియు సంచాలకులు పాఠశాల విద్యాశాఖ, హైదరబాద్ వారికి సమర్పితము